విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



తుపాన్ హెచ్చరికలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర- బిట్రగుంట :రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాగల మూడు రోజులలో భారీ వర్షాలు తుపాను ప్రభావం ఉన్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తగా కంట్రోల్ రూములు ఏర్పాటు చేస్తున్నట్లు బోగోలు మండల తహాశీల్దార్ ఆనాటి లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడవ తేదీ పార్థసారథి గ్రామ రెవెన్యూ అధికారి 8న ఏ కిరణ్ కుమార్, 9న వై మధు పదవ తేదీ కే మల్లికార్జున రావులు కంట్రోల్ రూమ్ విధులు నిర్వహిస్తారన్నారు పై నియమించిన అధికారులు తుఫాను ప్రభావిత గ్రామాలలోని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు అందిస్తారన్నారు.

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

- కంట్రోల్ కేంద్రం ద్వారా సత్వర స్పందన
- కమిషనర్ హరిత

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న భారీ వర్షాలకు నగర పాలక సంస్థ అన్ని విభాగాలఅధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ హరిత ఆదేశించారు. కార్యాలయంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యా లయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ భారీ వర్షాల సూచనల నేపథ్యంలో కార్పొరేషన్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితుల నుంచి సమాచారం తెలుసుకుని వెంటనే స్పందించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 18004251113,0861 230 1541 నెంబర్లకు సమాచారం అందించి నగర పాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని కమిషనర్ సూచించారు. పాదచారులు, వాహన చోదకులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన ప్రాంతాలలో అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు భారీ వృక్షాలు, హోర్డింగులు సమీపంలో నిలవడం, వాహనాలు పార్క్ చేయడం, విద్యుత్ స్థంబాలను చేతితో తాకడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ లోని అన్ని విభాగాల అధికారులు, ఇండోర్ , ఔట్ డోర్ సిబ్బంది, సచివాలయ సెక్రటరీలకు సెలవులు రద్దు చేస్తున్నామని, అత్యవసర సేవలు అందించేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహానికి నెల్లూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. నెల్లూరు రూరల్ మండల పరిధిలోని కనుపర్తిపాడు జడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు ప్రత్యేక హెలికాప్టర్లో బుధవారం మధ్యాహ్నం 3.45 గంటలకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. విపిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో వివాహానికి హాజరైన సీఎం తిరిగి సాయంత్రం 4.40 గంటలకు రేణిగుంటకు బయలుదేరారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యుత్, అటవీ, సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఉన్నారు. ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన వారిలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు జెడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ , పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గురుమూర్తి, మేయర్ పొట్లూరి స్రవంతి, శాసనమండలి సభ్యులు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, సూళ్లూరుపేట, నెల్లూరు గ్రామీణ, వెంకటగిరి, ఉదయగిరి, కందుకూరు, కావలి శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి , మానుగుంట మహీధర్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్, కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు, ఎస్పీ పి విజయరావు, జాయింట్ కలెక్టర్ కుర్మనాథ్, నెల్లూరు నగర కమిషనర్ హరిత, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, సుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్పర్సన్ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రముఖులు ఉన్నారు.

అకారణంగా తొలగించిన పింఛన్లపై వార్డు సచివాలయంలో పరిశీలన

- పవనన్న ప్రజాబాటలో జనసేన నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ నియోజక వర్గం లో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట 205వ రోజున 43వ డివిజన్ పి.ఎస్.ఎం. స్కూల్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగి ప్రజాసమస్యలను అధ్యయనం చేసి పోరాడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇంటింటికీ పర్యటిస్తున్న సమయం లో పలువురు మహిళలు, వృద్ధులు తమ సామాజిక పింఛన్లను అకారణం గా తొలగించిన తీరుని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వార్డు సచివాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా తమ సమస్య తీరడం లేదని వివరిం చారు. దీంతో బాధితులతో కలిసి కేతంరెడ్డి సంబం ధిత వార్డు సచివాలయాన్ని సందర్శించారు. అధికారులతో పింఛన్ తొలగింపునకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల విభజన వంటివి ప్రభుత్వం చేతిలో ఉండి కూడా ఎందుకు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. జనసేన డివిజన్ నాయకు లకు ఈ పింఛన్ల తొలగింపు అంశాన్ని వారం పాటు పరిశీలన చేయాలని, బాధితులను గుర్తించి సచివాలయం తో సంప్రదింపు జరిపి పరిష్కారం దిశగా అధికారులను కోరాలన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే వారం రోజుల తరువాత ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూ రుకు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ సంద ర్భం గా ముఖ్యమంత్రిని చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ముఖ్యమంత్రి ఎన్నికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి ని ముఖ్యమంత్రి అభినందించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి మెజారిటీ తో గెలుపొందాలని సూచించారు.

టూరిజం బోటు షికారు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా మైనారిటీల గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల తో విహార యాత్రలో కలిసి బి.చిరంజీవి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణా అధికారి ఎస్.కనకదుర్గా భవాని, జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి, ఎ.సాంబ శివారెడ్డి, డి.వి.యం, టూరిజం బోటు షికారు, దర్గా నెల్లూరులో విద్యార్థులల్లో పర్యాటక రంగం విద్యా ఉత్తీర్ణత పై అవగాహన కల్పించారు.

'ఇదేమి ఖర్మ'లో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాపురం మండలం సత్తివోలు పంచాయతీ లోని లింగన్నపాలెం గ్రామం నుంచి రాష్ట్రా నికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమాన్ని ఉదయగి రి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారా వు టిడిపి నియోజక వర్గ యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. లింగన్నపాలెం సత్యవోలు గ్రామాల్లో ఎస్సీ కాలనీలో పర్యటించి మహిళలతో మాట్లాడారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర సరుకులు ధరలు వారికి అందుతున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్తి వోలు గ్రామంలోని టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి , మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి అని అడిగి నేడు ప్రజలను నానా అవస్థలు గురి చేస్తున్నారన్నారు . రాష్ట్రంలో ఎక్కడ చూసినా బెదిరింపులు పోలీసు కేసులతో నానా ఆందో ళనల సృష్టిస్తున్నారని తెలిపారు. నిత్యావసర సరుకులు ధరలు పెరగడంతో పేద కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి వస్తోందన్నారు. రూ.10 వేలు ప్రజల అకౌంట్లో వేసి రూ.50 వేలు తిరిగి నొక్కేస్తున్నారన్నారు. పూర్తి స్థాయిలో దిగాలు పడిందని వారికి కల్పించాల్సిన వ్యవసాయ పరికరాలు రాయితీ వసతులు ఏమాత్రం అందడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే అన్ని విధాల రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. పంచాయతీ నుంచి మాల కొండ పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టాలన్న గద్దె రామకృష్ణ యువత నాయకులు సంకల్పం జయప్రదం చేయాలని మండల నాయకులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు చెంచల బాబు యాదవ్, టిడిపి జిల్లా అధికారులు కృష్ణయ్య ,మాజీ మండల కన్వీనర్లు , చెరుకూరు వెంకటాద్రి, లక్ష్మీనారాయణ, జిల్లా రైతు కార్యదర్శి రమేష్, మాజీ సర్పంచ్ గద్దె రాఘవయ్య, రాష్ట్ర బీసీ నాయకులు రాఘవేంద్ర పాల్గొన్నారు.

జడ శ్రావణ్‌కుమార్ ను కలిసిన కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-నెల్లూ రు: తూర్పు రాయ లసీమ టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డాక్టర్ కంచ ర్ల శ్రీకాంత్ జై భీమ్ భారత పార్టీ అధ్యక్షు డు, మాజీ న్యాయ మూర్తి ప్రస్తుత హై కోర్టు న్యాయ వాది జడ శ్రావణ్‌కుమార్‌ను విజ య వాడలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి, ఆయనను శాలువాతో సత్కరించారు. రాబోయే 2023 మార్చిలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలలో తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉప్పుటూరి

విశాలాంధ్ర - కావలి : నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కావలి పట్టణానికి చెందిన ఉప్పుటూరి బాలగురు స్వామిని మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ అయోధ్య నగర్ లోని పండూరి సంగమయ్య నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర నలుమూలలు నుంచి సంఘ నాయకులు విచ్చేసి, ఎజెండా లోని అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశం అనంతరం నూతన రాష్ట్ర అధ్యక్షులుగా మరోసారి ఉప్పుటూరి బాలగురుస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన రాష్ట్ర అధ్యక్షులు గా మరోసారి పసుపుల శ్రీనివాస్ ని రాయలసీమ నుంచి ఎన్నుకున్నారు. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు గా కాపారపు అప్పలనరసమ్మ ని ఉత్తరాంధ్ర నుంచి ఎన్నుకున్నారు.

కిసాన్ క్రాఫ్ట్ పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ధర్నా

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పొదలకూరు మండలం ప్రభగిరిపట్నంలో ఉన్న కిసాన్ క్రాఫ్ట్ పరిశ్రమల్లో అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని సీఐటియు ఆధ్వర్యంలో కార్మికులు వీఆర్సీ నుండి ప్రదర్శనగా బయలుదేరి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించడం అయినది. ఈ ధర్నాలో పాల్గొన్న సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీ.వి.వి. ప్రసాద్, కే .అజయ్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐటిఐ, పాలిటెక్నిక్ చేసిన వారికి కేవలం 9 వేలు మాత్రమే ఇస్తూ కనీస వేతనం అమలు చేయడం లేదని 18 వేల రూపాయలు ఇవ్వాలని తెలిపారు. కార్మిక శాఖ అధికారులు పరిశ్రమలపై పర్యవేక్షణ లేకపోవడం వలన ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఇప్పటికైనా శాఖాధికారులు కదిలి కార్మిక హక్కులను కాలరాస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత రెండు రోజుల నుంచి కార్మికులు పరిశ్రమ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న యాజమాన్యం మొండిగా వ్యవహరించడం సబబు కాదని తక్షణమే తొలగించిన కార్మికులకు విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. అనంతరం సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి కే .పెంచల నరసయ్య, ఎన్. సతీష్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండడం లేదని 10 గంటల పాటు పనిచేయించు కుంటున్నారని , పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్మిక శాఖ అధికారులు మౌన వహించడం సభవు కాదని పేర్కొన్నారు. అనంతరం డిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లేబర్ మాట్లాడుతూ కార్మికులను నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించడం చట్ట వ్యతిరేకమని తక్షణం యాజమాన్యంతో చర్చించి కార్మికులను విధుల్లోకి తీసుకునే విధంగా చూస్తామని, కనీస వేతనాలు అమలు చేయిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.

టిడిపి అధినేత తో అజీజ్ భేటీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: టిడిపి అధినేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ ఉండవల్లి లోని చంద్రబాబు నివాసంలో ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ క్రమంలో అబ్దుల్ అజీజ్ తో చంద్ర బాబు గంటసేపు మాటాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

కామాక్షితాయి సేవలో రామనందస్వామి

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డి పాలెం: విశాఖపట్నం శ్రీ సౌభాగ్య భువనే శ్వరి పీఠం స్వామీజి రామనంద భారతి స్వామిజీ, వారి బృందం విచ్చేసి మల్లికా ర్జున స్వామి కామాక్షితాయివార్లను దర్శిం చు కున్నారు. ఈ సందర్భం గా దేవ స్థాన చైర్మన్ పుట్టాలక్ష్మీ సుబ్రహ్మ ణ్యం నాయుడు, కార్యనిర్వహణా ధికారి డబ్బుగుంట వెంకటే శ్వ ర్లు, లక్ష్మీ గణపతి స్వామి వారికి, మల్లికార్జున స్వామి వారికి, సుబ్రహ్మణ్యేశ్వ ర స్వామి వారికి, కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారిని శేషవస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందచేశారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర- నెల్లూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన రాజ్యాంగ రచన నిర్మాణం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కల్పించి వారు ఆర్థికంగా ఎదుగుటకు అన్ని కులాల మతాల వారు స్వేచ్ఛ సమానత్వ సామాజిక న్యాయం సోదర భావంతో విరజిల్లింప చేసిన మహా నీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళలకు సమాన హక్కుల కోసం తన కేంద్ర మంత్రి పదవిని తృణపాయంగా త్యాగం చేసిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ న్యాయవాదిగా ఆర్థిక వ్యక్తుగా రాజకీయ వక్తగా, సామాజిక సంఘసంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అంటరానితనంపై ఆయన పూరించిన శంఖారావం నేటికీ అగ్ర జ్వాలలు పెల్లి పీకుతూనే ఉన్నాయి. మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ మహనీయునికి వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎల్లు సాల్మన్ రాజు. పప్పు సుధాకర్ .దాసరి పోలయ్య. ముసలి నరేంద్ర .దానం మాలాద్రి. పొంగులూరు సుధాకర్ .అరగల రమణయ్య వాటికల్అశోకు, నక్క యాదగిరి, కావాలి కృష్ణ, కాకి రామకృష్ణ పాల్గొన్నారు.

సమగ్ర గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

విశాలాంధ్ర బిట్రగుంట: బోగోలు మండలంలోని 16 గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికిప్రణాళికలు తయారుచేసే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న పథకాలను సచివాలయాల ద్వారా గ్రామాలలోనిపేదలకుసత్వరం అందజేసేందుకు అవసరమైన రెండురోజుల శిక్షణా తరగతులను బుధవారం బోగోలుమండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు మండలపరిషత్ అభివృద్ధిఅధికారి ఆర్ గోవింద రావు అధ్యక్షతన నిర్వహించినఈకార్యక్రమంలో కావలి డివిజన్ లెవెల్ అభివృద్ధి అధికారి ఎస్ కనకదుర్గ భవాని మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి తొమ్మిది లక్ష్యాలను నిర్దేశించిందని వాటిలో ముఖ్యంగా మహిళాశిశుసంక్షేమం సంపూర్ణ ఆరోగ్యంఆధార్ కార్డుల పునరుద్ధరణ వివాహధ్రువీకరణ పత్రాల మంజూరు కళ్యాణమస్తు వంటి పథకాలు ఉన్నాయన్నారు. పై పథకాలనమోదు, అమలుపై సచివాలయ సిబ్బంది పూర్తిస్థాయి అవగాహన కలిగిఉండాలన్నారు. వారితో పాటు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో జిల్లా అధికారులు, శాసనసభ్యుని ఆదేశాల మేరకు సమగ్రప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీదేవి సచివాలయసిబ్బంది గ్రామపంచాయతీలసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి

తీర ప్రాంత మత్స్యకార నేత ఆవులవాసు

విశాలాంధ్ర- కోవూరు: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఏపీసీఎం జగన్ మోహనరెడ్డి సారధ్యంలోవైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మూడున్నర ఏళ్ల లో జగన్ మోహన్ రెడ్డి మేలు చేస్తున్నారని తీర ప్రాంతమత్స్య కార నేత వైసీపీ నాయకులు ఆవుల వాసు అన్నారు. కోవూరు లో ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత గా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ప్రజలు పక్షాన నిలిచి ప్రతి బాధితుడ్ని గుర్తించి గడప గడప లో ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా అండగా నిలిచి ఆర్థిక సాయం చెయ్యడం పట్ల పలువురు మత్స్య కారులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రసన్న ప్రజలు మధ్యలో ఉంటూ నిరంతరం సమస్యలు పట్ల స్పందించే ఏకైక ఎమ్మెల్యే గా గుర్తుండి పోయారన్నారు. నాటి నుండి నేటివరకు రాజకీయ కుటుంబంలో జన్మించిన ప్రసన్న తన జీవితాన్ని ప్రజలకే అంకితం చెయ్యడం నియోజకవర్గం ప్రజలు అదృష్టం మని వాసు అన్నారు. మంచి మనస్సుతో మానవత్వం తో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే విజన్ ఉన్న నాయకుడు గా నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కే ఈ ఘనత దక్కింది అని అన్నారు. క్రమ శిక్షణ తో సమయం ప్రకారం. కార్యక్రమం లో పాల్గొనే ఎమ్మెల్యే కు తాము హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆవుల వాసు ఎమ్మెల్యే ను కొనియాడారు.

ఆలయాల భూముల ఆక్రమణపై చర్యలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: ఆలయ భూములు ఎవరైనా అన్యాక్రాంతం చేసుకున్న ఆక్రమించుకున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన 71 వ రోజు మండల పరిధిలోని దామరమడుగు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి అందిన ప్రభుత్వ లబ్ధికి సంబంధించి పత్రాలను అందజేశారు. చిన్నారులను పలకరించడం బడి మానేసిన, పంపించని తల్లిదండ్రులకు బడికి పంపించేలా సూచనలు ఇచ్చారు. కొందరికి తానే పోషణకు డబ్బులు ఇస్తానని చదువ మానవద్దు అని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓ పత్రికలో టీవీ ఛానల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఆలయ భూములు ఆక్రమించుకున్నారంటూ అసత్య ప్రచారాలు చేశారని దానిని తాను ఖండిస్తున్నామన్నారు.మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి, భూములు ఎవరైనా ఆక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఏ పార్టీ వారైనా భూములు ఆక్రమించి నట్టు రుజువైతే వారిని శిక్షించడానికి సైతం వెనకాడబోమన్నారు. ఇప్పటికే దేవాదాయ ధర్ మాదాయ శాఖ రెవెన్యూ అధికారులకు భూములకు సంబంధించి రికార్డులు పరిశీలించవలసిందిగా సూచించామన్నారు. ఓ పత్రిక సంబంధించిన వ్యక్తి అయిదు ఎకరాలు భూమి ఆక్రమించినట్లు అధికారులు తీల్చారని, అయితే వారు ఎన్నో ఏళ్లగా వాటిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నందున తగు న్యాయం చేసేలా అధికారులకు సూచన చేశానన్నారు. ఇంతలోనే ఓ పత్రికలో, చానల్లో ఇష్టం వచ్చినట్లు చూపించడం పచ్చ మీడియాకు అలవాటైందన్నారు. ఆలయ అధికారులు దేవుని సిబ్బంది భూములకు సంబంధించి మరోసారి రికార్డులను పరిశీలించాలని ఆయన సూచించారు. ఇప్పటికీ ఆ భూములు వివిధ సేవలకు సంబంధించిన వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయని అవన్నీ కూడా అమ్మవారి కి చెందిన భూములేనని ఆయన గుర్తు చేశారు. అవకతవకలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే శిక్షిస్తా మన్నారు. దామరమడుగు గ్రామంలో ఇప్పటికే 17 కోట్లకు పైగా నిధులు తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనకాడే ప్రసక్తే లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం ద్వారా వారు శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్నే చూడాలనుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి, చైర్ పర్సన్ మార్ల సుప్రజా ఎంపీపీ శ్రీనివాసులు ఎంపీడీవో నరసింహా రావు తహశీల్దార్ ప్రమీల పెన్నా డెల్టా మాజీ చైర్మన్ ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి మండల అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, లగుం తోట మస్తానయ్య, లలితమ్మ, శ్రీకాంత్ రెడ్డి, భరత్ ఉన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - కావలి : ఎస్సై, కానిస్టేబుల్స్ పోస్టులకు 5 సంవత్సరాల వయోపరిమితిని పెంచాలని, పరీక్ష కాల వ్యవధిని 90 రోజులకు పొడిగించాలని, ఫైర్, జైలు వార్డెన్ పోస్టులు విడుదల చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ వద్ద నుండి ఆర్డీవో కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఏవో సూర్య నారాయణ సింగ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా 6100 పోలీస్ కానిస్టేబుల్స్, 410 ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇందులో ఫైర్, జైలు వార్డెన్ పోస్టుల ప్రస్తావనే లేదన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత పోలీస్ నోటిఫికేషన్ విడుదలైన నోటిఫికేషన్ ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల్లో ఆందోళన కలిగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, నోటిఫికేషన్ విషయం లో పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఎంరమణ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాదయాత్రలో సంవత్సరానికి 6700 పోస్టులను విడుదల చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికి మూడు సంవత్సరాలు దాటిన తర్వాత కేవలం 6100 పోస్టులను విడుదల చేయడం దారుణం అన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి నోటిఫికేషన్లు లేకపోవడంతో లక్షలాదిమంది డిగ్రీలు, పీజీలు చదువుకొని సంవత్సరాల తరబడి ప్రిపేర్ అయిన వారికి ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లో వయసు లేదనే కారణంతో ఉద్యోగాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని, కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల వయోపరిమితిని పెంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అభ్యర్థుల వయోపరిమితిని, ఉద్యోగాల సంఖ్యను పరీక్ష సమయాన్ని కనీసం 3నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు అందరూ ఏకమై ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కావలి పట్టణ కార్యదర్శి పెంచల నరసింహం, డివైఎఫ్ఐ నాయకులు కృష్ణ మోహన్, పాశం కోటేశ్వర రావు, వెంకీ, పసుపులేటి శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, సూర్య, నిరుద్యోగులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత: టీడీపీ

విశాలాంధ్ర- నెల్లూరు: కందుకూరు నియోజకవర్గం లోని నామినేటెడ్ పదవులలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని కందుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన బీసీలకు కార్యక్రమం నిర్వహించారు. తొలుత పట్టణంలోని టిడిపి కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికపరంగా వెన్నుదన్నుగా నిలిచింది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని తెలిపారు. అప్పట్లో స్వర్గీయ ఎన్టీఆర్ ఒకేసారి 90 మంది బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి, బీసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తర్వాత చంద్రబాబు హయాంలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి, ప్రతి ఏటా పదివేల కోట్ల రూపాయలు కేటాయించి వివిధ రుణాలు అందించారని గుర్తు చేశారు. చేతివృత్తుల వారి కోసం ఆదరణ, వెనుకబడిన వర్గాల కోసం పెళ్లి కానుక, చంద్రన్న బీమా, విదేశీ విద్య, స్టడీ సర్కిళ్ళ ఏర్పాటు లాంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నుముక అని, రాజకీయ పదవుల్లోనూ వారికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించిందని అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక, బీసీలను కేవలం ఓటు బ్యాంకు గాని చూసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను నిలిపివేయడంతో పాటు, కొత్తగా ఒక్క పథకం కూడా ప్రకటించలేదన్నారు. 139 బీసీ కులాలకు 56 ఉత్తుత్తి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో రెండు కోట్ల మందికి పైగా బీసీలు ఉంటే వారిలో 4 లక్షల మందికి మాత్రమే నవరత్నాల లబ్ధి అందుతుందని, మిగిలిన వారు బీసీలు కాదా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు కేవలం ఉత్సవ విగ్రహాలేనన్న సత్యాన్ని ప్రతి బీసీ సోదరుడు గమనించాలని ఆయన కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 26 మంది బీసీ నేతలను హత్య చేయించడమే గాక, సుమారు 2500 మంది నేతలపై దాడులు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 650 మంది నేతలపై తప్పుడు కేసులు బనాయించారని అన్నారు. ఆదాయం వచ్చే పదవులను తన సామాజిక వర్గానికి కేటాయించి, ఉత్తుత్తి చైర్మన్ పదవులను బీసీలకు ముఖ్యమంత్రి కట్టబెట్టారని విమర్శించారు. ప్రభుత్వానికి 54 మంది సలహాదారులు ఉంటే వారిలో ఒక్క బీసీ నైనా ఎందుకు నియమించలేదని నిలదీశారు. కందుకూరు నియోజకవర్గం విషయానికి వస్తే, ఒక్క టీడీపీ తప్ప, కాంగ్రెస్, వైసీపీలు ఎప్పుడూ బీసీలను ఎదగనివ్వలేదన్నారు. చంద్రబాబు హయాంలో మాలకొండ చైర్మన్ పదవి, ఏఎంసీ పదవులను బీసీలకు కేటాయించామని, మరి వైసిపి హయాంలో వారికి ఏం న్యాయం జరిగిందని ప్రశ్నించారు. బీసీలను ఏం ఉద్ధరించారని గర్జన సభలు పెడుతున్నారో అర్థం కావడం లేదని నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడుతూ బీసీలను అన్ని విధాలా పైకి తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీయే అన్నారు. ఈసారి బీసీలు అంతా కలిసి తమకు అన్యాయం చేసిన జగన్ రెడ్డిని గద్దె దించే వరకు పోరాడాలని సూచించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు పూలే విగ్రహానికి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, గుడ్లూరు మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, నెల్లూరు పార్లమెంట్ బీసీ సాధికార సమితి కృష్ణ బలిజ సంఘ కన్వీనర్ పసుపులేటి శ్రీనివాసులు, రాష్ట్ర మేదర సంఘం సభ్యుడు భవనాసి వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు రాజ్యలక్ష్మి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకృష్ణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పోలుబోయిన శ్రీనివాసులు, రాచగర్ల శివ, రాసాని కృష్ణ, అమ్మనబ్రోలు మాధవ, సంగా రాము, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, చిత్తారు మల్లికార్జున, జాజుల కొండయ్య, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కామినేని అశోక్, పోకూరి మాల్యాద్రి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహ కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నెల్లూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి బత్తిన ఆదెమ్మ, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా గురువారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, చంద్రబాబు నగర్, సి బ్లాక్ నుండి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పర్యటించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి కరపత్రాలు అందించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా గ్రామాల్లో, డివిజన్లలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం వరకు నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ కూకటి ప్రసాద్, ఏఎంసి చైర్మన్ కూకటి హరి బాబు యాదవ్, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మహా గర్జనకు తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: మండల కేంద్రమైన జలదంకి నుంచి బిసి మహా గర్జనకు వైసీపీ నేతలు బయలుదేరారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలతో, మండల కన్వీనర్ చేవూరి జనార్ధన్ రెడ్డి సూచనల తో జలదంకి వైసీపీ మహిళా నేత తిప్పారెడ్డి ఇందిరమ్మ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే బీసీ మహా గర్జనకు జలదంకి నుండి భారీగా సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు బొచ్చు అనిల్ కుమార్ యాదవ్, వాకా శ్రీనివాసులు రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు గోసు మధు యాదవ్, ఉమామహేశ్వరరావు, సోషల్ మీడియా నేలపాటి మహేంద్ర, వైసీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు మెడికవర్ హెల్త్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జర్నలిస్టులకు అన్ని విధాల సహకరిస్తామని నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్ర మంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల ప్రముఖ పాత్ర వహిస్తున్నారని వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తా నని ఆయన పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రి అందించిన జర్నలిస్టులకు రాయితీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎం చంద్రశేఖర్. మెడికవర్ వైద్యశాల. జోనల్ ఇన్చార్జి మహేశ్వర రెడ్డి, మెడికవర్ డాక్టర్ నెల్లూరు ఇన్ చార్జ్ డాక్టర్ గణేష్ సామ్నా అధ్యక్ష కార్యదర్శులు సర్వేపల్లి రామ్మూర్తి, జి అనుక్ పాల్గొన్నారు.

బీసీ మహా గర్జనకు భారీగా తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ గర్జన మహాసభ కు వలేటివారి పాలెం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైసీపీ నేతలు భారీగా బయ లు దేరారు. కందుకూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి ఆదేశాలతో విజయవాడ లో జరిగే బీసీ మహా గర్జనకు వలేటివారిపాలెం మండలం నుండి భారీగా సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, అయ్యవారిపల్లి సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు, చుండి ఎంపీటీసీ యానాది, వైసీపీ నాయకులు కుంభాల క్రాంతి, ఇరుపని అంజయ్య, చుండి ఉపసర్పంచ్ తాడిబోయిన చిరంజీవి,అయ్యవారిపల్లి ఉపసర్పంచ్ మద్దులూరి కొండలరావు,పెయ్యల మల్లికార్జున,చెన్నెబోయిన శ్రీనివాసులు చప్పిడి రాధాకృష్ణ, ఆరేటి మాధవరావు నలగట్ల బ్రహ్మ య్య, టెంకం కొండలరావు, దుద్దూరిఅనిల్, ఇరుపని వెంకటేశ్వర్లు వైసీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

6, 12 సంవత్సరాల స్కేలును వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 6, 12 సంవత్సరాల స్కేలును వెంటనే మంజూరు చేయాలని కోరుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ని కలిసి నగరపాలక సంస్థ పాఠశాలల్లో పనిచేస్తున్న డీఎస్సి -2016 ఉపాధ్యా యులు 29 మందికి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఆరు సంవత్సరాల స్కేలు డీఎస్సి -2008 ఉపాధ్యాయులు 90 మందికి 12 సంవత్సరాల స్కేలు వెంటనే మంజూరు చేసి నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఎస్జిటి ఉపాధ్యాయుల సమైక్యాంధ్ర ఇఎల్ యుఎస్ నాడు నేడు హెచ్ఎం ఇఎల్ యు లతో సహా అప్డేట్ చేయడంతో పాటు వారికి రావలసిన అన్ని రకాల అరియర్స్ లను ఇచ్చిన తర్వాత మాత్రమే ఎస్ఆర్లను ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిలర్ భాస్కరయ్య, నెల్లూరు నగర అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా, ప్రధాన కార్యదర్శి కోలా కిరణ్, కార్యదర్శులు కోనేటి తిరుపతయ్య, తలారి మల్లికార్జున, మురళి పాల్గొన్నారు.

రాష్ట్రానికి పట్టిన కర్మ తొలగిపోవాలి

- పెంచలకోనలో టీడీపీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రానికి పట్టిన కర్మ తొలగి పోవాలని, జగన్మోహన రెడ్డి నుండి రాష్ట్ర ప్రజలను కాపాడాలని బుధవారం టీడీపీ నాయకులు, ప్రతినిధు లు రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తిరుపతి పార్ల మెం టు టిడిపి ఉపాధ్యక్షులు , క్లస్టర్ 3 ఇన్చార్జి కొండ్లపోడిరాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వెంకటగిరి ని యోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశానుసారం తిరుపతి పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు, క్లస్టర్ 3 ఇన్చార్జి కొండ్లపూ డి రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో 47వ బూతులో ఈ రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్య క్రమంలో ఈ రాష్ట్రానికి పట్టిన కర్మ తొలగిపోవాలని మునుప టిలా ప్రజలు సుఖ సంతోషాల తో ఉండాలని జగన్ బారి నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడాలని పెనుశిలలక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో, ఆదిలక్ష్మమ్మ సన్నిధిలో ఆంజనేయ స్వామికి విన్నవించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెంచల కోనలోని ప్రతి అంగడి తిరిగి వాళ్ల సమస్యలను నమోదు చేసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాపూరు మండల టీడీపీ అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్ రెడ్డి మహిళా అధ్యక్షు రాలు రమణమ్మ, తెగచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబశివరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ కండే రమణయ్య, మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు షేక్ రహ్మాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకచర్ల వేమయ్య, బూతు కన్వీనర్లు వడ్లపల్లి సింహాద్రి, నాగ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ఫిబ్రవరిలోపు గోదాముల నిర్మాణాలను పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వ్యవసా య ఉత్పత్తు లను నిల్వ చేసుకునేందుకు వీలుగా జిల్లాకు మంజూ రైన బహుళార్థ సౌకర్యాల కేంద్రాల (గొడౌన్ల) నిర్మాణా లను 2023 ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, అధికా రులను ఆదేశిం చారు. బుధవారం ఉదయం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో బహుళార్థ సౌకర్యాల కేంద్రాల నిర్మాణాలపై కలెక్టర్ చక్రధర్ బాబు, సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం నిర్వహించి గోదాముల నిర్మాణాల పురోగతి, నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 48 గోదాములకు గాను 19 గోదాములు పూర్తికాగా, 6 గోదాముల నిర్మాణాలు ఫినిషింగ్ స్టేజ్ లోను, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. గోదాముల నిర్మాణాలను 2023 ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తిచేసి ఈ సీజన్లో నే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 3వ విడత మంజూరైన 127 గోదాములకు సంబంధించి త్వరితగతిన గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఓ తిరుపాల్ రెడ్డి, నాబార్డ్ డిడిఎం రవి సింగ్, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో బోగస్ ఓటర్లు తొలగించండి

డిఇవోకు ఎస్టియు, ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణ ప్రాంతాలలో భాగంగా నెల్లూరు జిల్లాలో అర్హత లేని పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటర్లు నమోదు జరిగిందని, జిల్లాలో నమోదైన ఓటర్లను పరిశీలించి వారిని అనర్హులుగా ప్రకటించి అక్రమ ఓటర్లను తొలగించాలని ఎస్టియు, ఎఐఎస్ఎఫ్ సంయుక్తంగా జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బా రావు ని మర్యాదపూర్వకంగా కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండలు మాట్లాడుతూ అర్హత లేని వారిని రాజకీయ పలుకుబడితో ఓటర్లుగా నమోదు చేశారని, అర్హత కలిగిన కొందరు ఓటర్లుగా నమోదు కాలేదని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి అన్ని మండలాల , తాలూకాల ఓటర్ల నమోదు ప్రక్రియను కూలంకుశంగా పరిశీలించి అనర్హులను తొలగించి ఆమోదయోగ్యమైన ఓటర్ల లిస్టు తయారు చేయాలని వారు కోరారు. తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియ లో భాగంగా ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేయకుండా కాంప్లెక్స్ పరిధి, మండల పరిధి మరి అవసరమైతే పక్క మండలం వరకు మాత్రమే బదిలీ చేసేలా చూడాలని కోరారు. ప్రమోషన్ పొంది దాదాపు రెండు నెలలు కావస్తున్నా వారికి పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వలేదని, ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని, తక్షణ ప్రమోషన్ ఉపాధ్యాయులకు ఖాళీలను కేటాయించి జాయినింగ్ ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన ఏడుకొండల తో పాటు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాలకు వైసీపీ చేసింది శూన్యం

- మాజీ ఎంపీ చింతామోహన్

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్రంలో వెనుకబడిన వర్గా లకు వైసీపీ ప్రభుత్వం చేసింది శూన్యమని మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శిం చారు. బుధవారం ఆయన మనుబోలులో భారత్ జూడో యాత్రలో భాగంగా అంబేద్కర్ నగర్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ బీసీ గర్జన పెట్టే హక్కు బీసీల గురించి మాట్లాడే హక్కు వైసీపీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మూడున్నర సంవత్సర వైసిపి పాలనలో దళితులు వెనుకబడిన వర్గాల్లో వైసీపీ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు దళితులకు వైసీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని వివరించారు. వంటనూనె ధరలు, గ్యాస్ ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు అన్ని పెరిగి సామాన్యులు బతక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. బీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు. 27 శాతం బీసీలకు రిజర్వేషన్ ఫైలు కోర్టులో ఉన్న నేపథ్యంలో తాను ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తో మాట్లాడి లాయర్ ను ఏర్పాటు చేసి బీసీలకు 27 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా కృషి చేశామని తెలిపారు. కాంగ్రెస్ చేసిన ఈ ఘనత వల్లే అనేక మంది వెనుక బడిన తరగతుల వారు ఐఏఎస్, ఐపీఎస్, ఎక్సైజ్ టాక్స్ అధికారులుగా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. కాంగ్రెస్ చేపట్టిన భారత్ జోడో యాత్రకు విశేష స్పందన లభిస్తోందని అన్ని పార్టీలు, కులాలు, మతాలను కలుపుకొని ముందుకు సాగుతున్నామని తెలిపారు. వ్యవసాయ రంగం పూర్తిగా వెనుకబడి పోయిందని పేర్కొన్నారు. రైతులు గిట్టుబాటు ధరలు లేక నష్టాలు పాలు అవుతున్నారని గుర్తు చేశారు. రాబోయే సంవత్సర కాలంలో రాష్ట్రంలో గొప్ప మార్పు రాబోతుందని పేర్కొన్నారు.

బీసీ మహాసభకు బయలు దేరిన నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ వేదికగా జరుగుతున్న జయహో బీసీ మహా సభకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు మున్సిపల్, రూరల్ మండల పరిధిలో నాయ కులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. రూరల్ కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు తోట కృష్ణయ్య, మస్తానయ్యలతో కలసి రూరల్ పరిధిలోని గ్రామాల నుంచి వైసీపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఆత్మకూరు పట్టణం నుండి మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, బీసీ నాయకులు తాటిబోయిన సురేష్, చిల్లూరు వెంకటేశ్వర్లు, ఉల్సా పెంచలయ్య, కౌన్సిలర్ మహబూబ్ బాష ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు విజయవాడలో జరుగుతున్న బీసీ మహాసభకు తరలివెళ్లారు.

ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి : చేవూరు శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారోత్స వానికి ఆత్మకూరు నియోజక వర్గం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లి ప్రమాణ స్వీకారోత్స వాన్ని విజయవంతం చేయాలని పీసీస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జి చేవూరు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజును ఎన్నిక చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పార్టీకి విస్తృతంగా సేవలు అందించిన వారికి అధిష్టానం గుర్తింపునివ్వడం ఆనందదాయకమని తెలిపారు. వారి సారధ్యంలో తాము మరింతగా పార్టీకి సేవలు అందించి పార్టీ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకారం ఈనెల తొమ్మిదో తేదీన విజయవాడలో జరగనున్న దృష్ట్యా ఈ కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా హాజరుకావాలని ఈ సందర్భంగా చేవూరు శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్ చార్జులు మర్రిపాడు మండల ఇన్ చార్జి తిరుపాలు, ఏఎస్ పేట మండలం ఇన్ చార్జి, పీసీసీ మెంబర్ షేక్ ఖాజా రంతుల్లా, సంగం మండల ఇన్ చార్జి కొల్లూరు ప్రసాద్, ఆత్మకూరు మండల ఇన్ చార్జి హర్ష కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వన్నం.నాగరాజు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: దేశ సమగ్రతకు, దేశ రక్షణ కోసం త్రివిధ దళాల్లో పనిచేస్తున్న జవా న్ల ను ప్రోత్సహించడానికి, వారికి సహాయ సహకారాలు అందించ దానికి దేశ పౌరులుగా కనీస బాధ్యతగా త్రివిద దళాల పట్ల భక్తితో గౌరవంతో జాతీయ సాయుధ దళాల పతాక దినోత్సవంలో అందరూ కూడా భాగస్వాములై ఫ్లాగ్ డే నిధికి ప్రతి ఒక్కరూ విరాళాలు ఇవ్వాలని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సాయుధ దళాల పతాక దినోత్సవంలో భాగంగా పతాక నిధికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించి, విరాళాన్ని అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాహసోపేత వీర జవాన్ల కు వందనం సమర్పించేందుకు, వారి కుటుంబాలకు చేయూత నిచ్చేం దుకు సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపు కుంటు న్నామన్నారు. దేశ సమగ్రతకు పనిచేసే సైనిక, రక్షణ కుటుంబాలను ఆదుకునే బాధ్యత మనపై ఉందన్నారు. దేశ రక్షణ కోసం త్రివిధ దళాల్లో పనిచేస్తున్న జవాన్లను ప్రోత్స హించడానికి, వారికి సహాయ సహకారాలు అందించడానికి దేశ పౌరు లుగా జాతీయ సాయుధ దళాల పతాక దినోత్సవంలో అందరూ కూ డా భాగస్వాములై ఫ్లాగ్ డే నిధికి ప్రతి ఒక్కరూ విరాళాలు ఇవ్వా లన్నారు. ప్రజలందరూ వయ సుతో సంబంధం లేకుండా పిల్లలు, పెద్దలు ఈ నిధికి విరివిగా విరాళా లను అందించి దేశ ఐక్యతకు మన మందరం తోడ్పాటు అందించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ రూపొందించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.ఎస్. రమేష్, 10వ ఆంధ్ర నావెల్ యూని ట్ ఎన్సిసి అధికారులు నరేంద్రబాబు, సివినాగరాజు, ఎన్సిసి క్యాడె ట్లు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు : ఎంపీడీఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు మండలం లోని అన్ని గ్రామల అభివృద్ధి కి ప్రణాళికలు ఎంతో దోహపడుతాయని ఆత్మకూరు ఎంపీడీ ఓ సి శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రభు త్వ ఆదేశముల మేరకు ఎన్నడూ లేనివిధంగా నిబంధనల మేరకు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు సక్రమంగా తయారు చేసేందుకు జిల్లా, డివిజన్ మండల స్థాయిలో జీపీడీపీ శిక్షణకు అన్ని శాఖల అధికారులకు శిక్షణ కార్యక్ర మాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ శిక్షణ లో అందరూ పాల్గొని తగిన విధంగా నైపుణ్యాభివృద్ధి సాధించి పంచాయతీ అభివృద్ధికి దోహపడాలని ఎంపీడీఓ కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మ గాంధీ పటానికి పూలమాల వేసి ఘనంగా నివళులర్పించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి టి ఉషారాణి, ట్రైనర్లు భాస్కర్, షేక్ షఫీ, కంప్యూటర్ ఆపరేటర్ ప్రదీప్ లు అధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ లో అప్పారావు పాలెం, బట్టేపాడు, వాసిలి సర్పంచులు, పంచా య తి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సైనిక దళాల కుటుంబాలకు అండగా సైనిక వెల్ఫేర్ ఫండ్ సేకరణ: హెచ్ఎం

విశాలాంధ్ర-రాపూరు: సైనిక దళాల కుటుం బాలకు అండ గా సైని క వెల్ఫేర్ ఫండ్ సేకరణ నిమిత్తం రాపూరు మండ లం లోని గోను పల్లి ఉన్నత పాఠశాలకు డాక్టర్ ప్రసన్న కుమార్ (సిఆర్ పి గుండ వోలు), నరసింహులు (సిఆర్ పి పెనుబర్తి కాంప్లెక్స్) వచ్చారని గోనుపల్లి ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు అచా ర్య నాగేంద్ర కుమార్ తెలిపారు. అయన మాట్లాడుతూ సై నిక దళాల కుటుంబాలకు అం డగా మొదలు పెట్టిన సైనిక వెల్ఫేర్ ఫండ్ సేకరణనిమిత్తం వచ్చిన వారికి ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొని , సైనిక దళాల కుటుం బాలకు అండగా నిలుస్తామని , దేశ భద్రతకు మీ రు చేస్తున్న త్యాగానికి సెల్యూ ట్ చేస్తూ, ఫండ్ కొరకు తమ సహాయ సహకారాలు అందిం చారని, తమ చిన్నారులు చూపిన ఔదార్యం, వారిలోని దేశాభిమానానికి , మంచిత నానికి, సేవా నిరతికి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో తమ ఉపాధ్యాయ బృందం పరంధామయ్య , నరేంద్ర, ప్రసాద్, రాజేశ్వరి, భాగ్య లక్ష్మి (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత) , ఆయా ఆది లక్ష్మి, నరసింహులు పాల్గొన్నారని ప్రధానోపా ధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ తెలిపారు.

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

- రూ.1850 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి
- కలెక్టరేట్ వద్ద ఎస్టియు ధర్నా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభు త్వం విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరి ష్కా రంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి, సాచివేత ధోరణి, ఎన్నడూ లేని, ఎక్కడా లేని, నియంత్రత్వ, అప్రజాస్వామిక వైఖరిని తలపి స్తూ, మంత్రి, ఉన్నతాధి కారులు సమన్వయ సమావేశాలు నిర్వహించినా, ఎన్నోసార్లు ప్రాతినిధ్యాలు చేసినా, ఇచ్చిన హామీలు నెలలు గడువు గడిచినా అమలుకు నోచుకోలేదు. డిఏలు, పిఎఫ్, ఎపిజిఎల్ఎస్ఐ రుణాలు, సంపాదిత సెలవు నగదు,మంజూరు, మెడికల్ బిల్లుల చెల్లింపు, పిఆర్సి బకాయిలు చెల్లింపులో తీవ్ర జాప్యం, సిపిఎస్ రద్దు హామీ అమలులో నిర్లక్ష్యం కమిటీలతో కాలయాపన చేస్తూ జిపిఎస్ తీసుకొచ్చారు. ప్రతి ఉద్యోగికి పిఆర్సి బకాయి ఉంది. జీతం కూడా ఒకటో తేదీన కనీసం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. బకాయిలు అడుగుతుంటే తీరని కోర్కెలు అంటూ మంత్రులు మాట్లాడుతున్నారు. కొన్ని రోజులు పోతే జీతం కూడా కోర్కె అనే పరిస్థితి వస్తుందేమో అన్న ఆందోళనతో, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ప్రజల్లో భాగస్వాములే అనే విషయాన్ని మరిచిన నేపథ్యంలో వీటన్నింటికి నిరసనగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ మనోహర్ ,ఏడుకొండలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షు లు రాజ మనోహర్ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మొదటి దశలో భాగంగా ఈ ధర్నా చేపట్టామని డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్ర స్థాయిలో రెండో దశ చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, పిఎఫ్, ఏపీజీఎలఐ రుణాలు చెల్లింపులు చేయాలని కోరారు. సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన టిఏ, డి.ఏ బకాయిలను చెల్లించాలని, మెడికల్ బిల్లులు మంజూరులో తీవ్ర జాప్యాన్ని నివారించాలని యాప్ ల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డి.ఆర్.ఓకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు రాజమనోహర్, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు ,ఆర్థిక కార్యదర్శి నరసింహం, రాష్ట్ర కౌన్సిలర్లు దేగా మహేష్, కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మస్తాన్, సుమన్, వీరస్వామి, వివిధ మండలాల నుండి ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపండి:ఎమ్మెల్యే

- తుపానుపై ప్రజలను అప్రమత్తం చేయండి
- అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అధికారులకు అందుతున్న వినతులు, సర్వే ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కా రంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మండలాల వారీగా అధికారులకు గడప గడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశాల ద్వారా అధికారులు స్వీకరించిన వినతులు, పరిష్కారించిన సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజక వర్గ వ్యాప్తంగా గుర్తించిన అభివృద్ధి పనుల గురించి, వాటి ప్రతిపాదనలు ఏ మేరకు సిద్దం చేసి పంపి ఉన్నారని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచిం చారు. ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలపై అధికారులు నిర్ణీత గడువులోపు పరిష్కారాలు చూపాలని తెలిపి ఉన్నామని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కార నివేదికలను తమకు తెలపాలన్నారు. అవసర మైన అభివృద్ధి పనులపై తమ దృష్టికి తీసుకొస్తే ఉన్నతాధి కారులతో మాట్లాడి మంజూరు చేయిస్తా నని పేర్కొన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్య లు అధికంగా ఉన్నట్లు తెలుస్తోం దని, సాదాబైనమా భూముల సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరుజిల్లాకు తుఫాను ముప్పు ఉందని ఉన్నతాధికారుల నుండి సమాచారం వస్తున్న నేపథ్యంలో పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వర్షాల వల్ల ఎలాంటి నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు : రాష్ట్ర వ్యాప్తం గా విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిలో ఉం దంటూ వారి సమస్యల వెంటనే పరిష్క రించాలంటూ ఆత్మకూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన, ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. తొలుత వారు ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ సమస్యల గురించి నినాదాలు చేస్తూ ర్యాలీగా సాగారు. ఈ సందర్భంగా విద్యార్థుల పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ విద్యార్థులతో పాటు ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా సెక్రెటరీ శ్రీనివాసులు,ఆత్మకూరు సెక్రెటరీ బాలాజీ,అధ్యక్షులు రాజేష్, ఖాదర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ కాలేజీలు ప్రారంభమై ఆరు నెలలు అవుతున్న వారికి పుస్తకాలు అంద జేయలేదని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు వెంటనే అందజేయాలని, అమ్మ ఒడి పథకం పేద కుటుంబంలోని విద్యార్థులందరికీ వర్తింపచేయాలని, హాస్టల్లోని విద్యార్థులకు మెస్ బిల్లులు పెంచాలని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, వసతి గృహాల్లో సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని కోరారు.

చురుగ్గా నెల్లూరు రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులు

- రూ.102 కోట్ల అంచనా వ్యయంతో ఆగస్టు 2022లో కాంట్రాక్టు అప్పగింత
- మే 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్ లను సుందరంగా తీర్చి దిద్దేందుకు, ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించడానికి 'రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి' అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ను చేపట్టింది. ఇందులో భాగంగా, నెల్లూరు స్టేషన్ పునరాభివృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించింది. దీనికి అనుగుణంగా ఈ కీలకమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు కాంట్రాక్ట్ ను ఆగస్టు 2022లో ఎంఎస్ ఎస్సిఎల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ ,(హైదరాబాద్)కి ఇచ్చారు. ఈ పనులను 21 నెలల వ్యవధిలో అంటే మే, 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. నెల్లూరు రైల్వే స్టేషన్ ముఖ్యమైన గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక ప్రధాన జిల్లాగా పేరొందింది. ఈ జిల్లాలో విద్యార్థులు , యాత్రికులు, వ్యాపారస్తులు అధిక సంఖ్యలో ప్రయాణించడంతో దీనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ప్రస్తుతం, ప్రస్తుతం దాదాపు 30 వేల మంది ప్రయాణికులు ఈ స్టేషన్ నుండి ప్రయాణం కొనసాగి స్తున్నారు. ఈ సంఖ్య రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ పరిస్థితు లను దృష్టిలో ఉంచుకుని, స్టేషన్ పునరాభివృద్ధి పరిచేందుకు ప్రస్తుత భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలను అందించేందుకు ఇంజనీరింగ్ ప్రొక్యూర్మెంట్ కన్స్ట్రక్షన్ ఈపిసి విధానంలోప్రణాళికను రూపొందించి పనులు చేపడు తోంది. నిర్ణీత గడువులోగా స్టేషన్ పునరాభివృద్ధి పనులను పూర్తి చేసే క్రమంలో ఇదివరకే పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలు సంక్షిప్తంగా ఇలా ఉన్నాయి. సైట్ కార్యాలయాలు, కాంక్రీట్ ల్యాబ్, సామగ్రిని నిల్వచేసేందుకు స్టోరేజ్ షెడ్ల ఏర్పాటుకు అవసరమైన నిర్మాణం పూర్తయింది.మట్టి పరీక్ష, నీటి పట్టిక స్థానం, స్టాండర్డ్ బేరింగ్ కెపాసిటీ పరీక్షలకు సంబంధించి టోటల్ స్టేషన్ ప్రాంగణానికి సంబంధించిన సర్వే, భౌగోళిక పరిశోధన పూర్తయింది. స్టేషన్ ఆవరణలో ఉన్న కోర్టు కార్యకలాపాలకు ఆటంకం

కలగకుండా చూసుకోవడానికి, కోర్టు పని తీరు కోసం, ప్రభుత్వ రైల్వే పోలీస్ (జీఆర్పి) కార్యాలయం కోసం తాత్కా లిక నిర్మాణం పూర్తయింది. దీంతో పాటు శాశ్వత కోర్టు భవన నిర్మాణానికి మార్కిం గ్ ఇచ్చారు. ప్లాట్ఫారమ్ నెం.1లో కవర్ ఓవర్ ఫ్లాట్ ఫార్మ్ (సిఓపి)లను ఏర్పా టు చేసేందుకు దిమ్మెల నిర్మాణం పూర్తయింది. సిఓపి షెల్టర్ల పనులు పురోగతిలో వున్నాయి. ఈస్ట్ సైడ్ స్టేషన్ బిల్డింగ్ రూప కల్పన పూర్తయింది. వాటిని నిర్ధారణ నిమిత్తం ఐఐటి మద్రాస్కు పంపించారు. నెల్లూరు స్టేషన్లో పునరాభివృద్ధి పనులు ప్రారంభ మయ్యా యని, ఈ ముఖ్యమైన ప్రాజెక్ట్ పురోగతిని ప్రతి దశలోనూ పర్యవేక్షిస్తు న్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. ఈపీసీ విధానంలో అప్గ్రేడేషన్ పనులు మంజూరు అయ్యాయని , నిర్ణీత గడువు లోపు పూర్తి చేస్తామని జనరల్ మేనేజర్ తెలిపారు. అవసరమైన అన్ని ఆధునిక ప్రయాణికుల సౌకర్యాలు నిర్ణీత వ్యవధిలో పనులను పనిచేసేలా పూర్తి సహకారం అందిం చాలని ఆయన అధికారులను ఆదేశించారు.

బీసీల గుండె చప్పుడు టిడిపి

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: బీసీల గుండె చప్పుడు టిడిపి, వైసీపీ తలపెట్టిన 'జయహో బీసీ' టిడిపి బహిరంగ సభ పేరే అని, పేరు దొంగిలించినంత సులభం కాదు బీసీ లను టీడీపీ నుండి వేరు చేయడం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. బీసీల పట్ల వైసిపి ప్రభుత్వ వైఖరికి, నేడు తలపెట్టిన బహిరంగ సభ పేరు 'జయహో బీసీ' కు పొంతన కుదరడం లేదన్నారు. సభకు 'బీసీ వంచన' పేరు బాగా సరిపోతుందన్నారు. వైసీపీ పాలన లో బీసీలు అణచివేతకు గురవు తున్నారని, ప్రశ్నిస్తున్న బీసీ నేతలపై దాడులు నిత్యకృత్యం అయ్యాయన్నారు. పుంగనూరు కు చెందిన బీసీ నేత రామచంద్ర యాదవ్ ఇంటిపై జరిగిన దాడి వైసీపీ నిజ స్వరూపానికి నిదర్శనం అన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదని, బీసీలు ఇక వైసీపీని నమ్మరని, టిడిపి నుండి బీసీ లను వేరు చేయడం జగన్మోహన్ రెడ్డి తరం కాదన్నారు. బీసీ లను ఏం ఉద్ధరించారని "జయహో బీసీ" నిర్వహిస్తున్నారు? 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించినందుకా?16,800 స్థానిక సంస్థల పదవుల్ని బీసీలకు లేకుండా

చేసినందుకా ? అని ప్రశ్నించారు. మూడున్నరేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలన లో ఒక్క బీసీ కి కూడా ఒక్క రూపాయి రుణం, ఉపాధి అందలేదు. పైగా ప్రశ్నించిన బీసీ నేతలపై తప్పుడు కేసులు మోపారన్నారు. ముఖ్యమైన పదవులను తన సామాజిక వర్గాలకు కేటా యించుకున్న జగన్మోహన్ రెడ్డి , ఉత్సవ విగ్రహాల లాంటి పదవులను, నిధులు లేని కార్పొరేషన్లను బీసీలకు అంటగట్టారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే బీసీలు ఆర్థికంగా , రాజకీయంగా ఉన్నత స్థానాలు పొందారని, బీసీల సంక్షేమం, అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం అన్నారు. కర్నూలులో వైసీపీ నేతలు కోట్లాది రూపాయలను కుమ్మరించి, అధికారాన్ని ఉపయోగించి నిర్వహించిన సీమ గర్జన ప్రజల మద్దతు లేక తుస్సుమందని, సీమ గర్జనను మించి "జయహో బీసీ" విఫలం అయిందన్నారు.